94406 62699 www.rajadhanivartalu.com rajadhanivartalu rajadhaniv RNI No. APTEL 2015/ 66622 స్థాపితం : 2015 Postal Regd No: GTR/84/2019-21

'MEDIA IMPACT ON PRESENT DAY EDUCATION'
పై టాపిక్‌తో త్వరలో మీముందుకు 'రాజధాని వార్తలు' 4వ వార్షికోత్సవ ప్రత్యేక సంచిక రానుంది. ఈ సంచికలో భాగస్వామ్యం అయ్యేందుకు సంప్రదించండి.
బోస్ : 94406 62699

**మంగళగిరి ప్రెస్ కబ్ల్‌కు శంఖుస్థాపన**
ఎమ్మెల్యే ఆర్‌కె చొరవతో సంక్రాంతి నాటికి భవనం సిద్ధం - వార్త 4 లో

# రాజధాని వార్తలు
RAJADHANI VARTALU

* 'ఓటుకు కోట్లు' కేసుపై సుప్రీంలో మరోసారి పిటిషన్ - వార్త 2 లో
* చంద్రబాబు క్షమాపణ చెప్పాలి - రాజధాని రైతులు - వార్త 4 లో
* 'మత ప్రచార మార్పిడి' అభూత కల్పనే - అంజాద్ భాషా - వార్త 4 లో

అమరావతి సంపుటి : 5 సంచిక : 6 పేజీలు 5 వెల: రూ. 2.00 ఆంధ్రప్రదేశ్ ' రాజధాని' తొలి తెలుగు వార పత్రిక సోమవారం 25, నవంబర్ - ఆదివారం 01, డిసెంబర్ , 2019
Amaravati Volume : 5 Issue : 6 Pages 5 Rate : 2.00 ANDHRA PRADESH CAPITAL'S FIRST TELUGU WEEKLY Monday 25,Nov.-Sunday 01, December, 2019



నమస్తే శారదా దేవి విశాఖ పురవాసిని ! త్వామహం ప్రార్థయే నిత్యం విద్యాం శ్రియంచ దేహిమే !!

## ఫిట్ ఇండియా స్కూల్ గ్రేడింగ్ పీఎం మోడీ

**రాజధాని వార్తలు, న్యూఢిల్లీ :** దేశవ్యాప్తంగా పాఠశాలల్లో ఫిట్ ఇండియా స్కూల్ గ్రేడింగ్ విధానాన్ని ప్రధాని నరేంద్ర మోడీ ఆదివారం ప్రారంభించారు. ఫిట్ ఇండియా స్కూల్ ర్యాంకింగ్స్ మూడు విభాగాలుగా విభజించబడ్డాయి. మొదటి స్థాయి ర్యాంకింగ్ అయిన ఫిట్ ఇండియా పాఠశాలలు, ఫిట్ ఇండియా స్కూల్ (3 స్టార్) , ఫిట్ ఇండియా స్కూల్ (5 స్టార్) (పాఠశాల ఇచ్చే ప్రాముఖ్యత స్థాయిని బట్టి ఫిట్నెస్).

ఫిట్నెస్ కార్యకలాపాలకు అందుబాటులో ఉన్న సౌకర్యాలతో పాటు, దాని విద్యార్థులు, ఉపాధ్యాయులలో ఫిట్నెస్ను పెంపొందించడానికి పాఠశాల ఎంత ప్రాముఖ్యత ఇస్తుందనే దానిపై ర్యాంకింగ్ స్థాయి ఆధారపడి ఉంటుంది.

తన ప్రసిద్ధ రేడియో కార్యక్రమమైన మన్ కి బాత్ ఆదివారం మాట్లాడుతూ, "ఫిట్ ఇండియా ఉద్యమంలో, ఫిట్‌నెస్‌కు అనుగుణంగా ర్యాంకింగ్ పాఠశాలలకు షెడ్యూల్ రూపొందించబడింది. ఈ ర్యాంకింగ్ సాధించిన పాఠశాలలు ఫిట్ ఇండియా





లోగో మరియు జెండాను కూడా ఉపయోగించగలవు.

**రాజకీయాల్లోకి రావాలని అనుకోలేదు**

రాజకీయాల్లోకి రావాలని ఎన్నడూ అనుకోలేదని ప్రధాని మోదీ వెల్లడించారు. కానీ, ప్రస్తుతం రాజకీయాల్లో ఒక భాగమై, దేశ ప్రజలకు సాధ్యమైనంత మేరకు సేవ చేసేందుకు కృషి చేస్తున్నానని పేర్కొన్నారు. అయోధ్యపై సుప్రీంకోర్టు తీర్పు అనంతరం సహనం, సంయమనం, పరిణతి చూపిన దేశ ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

**విశాఖ స్కూబా డైవర్లకు ప్రధాని ప్రత్యేక ప్రశంసలు**

పర్యావరణం, సుముద్ర జీవుల పరిరక్షణకు విశాఖకు చెందిన 'ప్లాటిపస్ ఎస్కేప్'అనే సంస్థకు చెందిన స్కూబా డైవర్లు చేస్తున్న క ృషిపై ప్రధాని మోదీ ప్రశంసలు కురిపించారు. మిగితా 2లో

## ఇడుపులపాయ టూరిజం సర్క్యూట్‌పై సీఎం జగన్

**రాజధాని వార్తలు, అమరావతి :** ఇడుపులపాయ టూరిజం సర్క్యూట్‌పై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. సోమవారం సీఎం క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ఈ సమావేశంలో కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, బ్యూటిఫికేషన్ అధికారులు పాల్గొన్నారు. వైఎస్సార్ మెమోరియల్ గార్డెన్, గండి టెంపుల్ కాంప్లెక్స్, ఐఐటీ క్యాంపస్, ఎకో పార్క్, జంగిల్ సఫారీ, పీకాక్ బ్రీడింగ్ సెంటర్ ఎస్టిమేషన్ వివరాలను సీఎం దృష్టికి తీసుకువచ్చారు.

ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ.. బ్యూటిఫికేషన్ పెరిగే విధంగా ఆర్కిటెక్చర్ ఉండాలని అధికారులకు సూచించారు. ఏ పని చేసినా దీర్ఘకాలికంగా మన్నికతో పాటు ప్రాజెక్టు ఆకర్షణీయంగా ఉండేలా రూపొందించాలని చెప్పారు. కాలక్రమేణా సుందరీకరణ ప్రాజెక్టు



వన్నె తగ్గకుండా చూసుకోవడంతో పాటు ఆకర్షణీయంగా ఉండేందుకు కావాల్సిన అన్ని పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కడప, పులివెందులను మోడల్‌టౌన్స్‌గా తీర్చిదిద్దాలని సూచించారు. మిగితా 2లో




విశాఖపట్నం దగ్గర పెందుర్తి నియోజకవర్గంలోని చిన్నముషిడివాడ లోని శారదాపీఠం

## లోక కళ్యాణార్థం శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర స్వామి

సకల చరాచర సృష్టిలో మానవ జన్మ ఉత్కృష్టమైనది. భూమిపై ఉన్న సకల జీవులు మానవుడికి ఆలంబనగా నిలిచేవే. అందుకే సర్వజీవుల క్షేమాన్ని కాంక్షిస్తూ శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి స్వామివారు ధార్మిక శంఖాన్ని పూరించారు. పాశ్చాత్య ఆకర్షణల పాలబడిన జనం వేద ధర్మానికి దూరం అవుతున్నారని వ్యధ చెంది వేద ధర్మ ప్రచారానికి పూనుకొని జగతిని తీర్చిదిద్దే పనిలో పడ్డారు. మాయలు చేస్తూ భక్తులను ఆకర్షించడం వేద విరుద్ధం. తంత్రాలు చూపి జనాన్ని సమ్మోహనం చేయడం వేదం ఒప్పుకోదు. ధర్మప్రచారానికి కాషాయం కట్టానని త్రికరణ శుద్ధిగా నమ్మే స్వామి రుషి సమ్మతమైన జీవితాన్ని గడుపుతూ సకల మానవాళి అభ్యున్నతికి పాటుపడుతున్నారు. శాస్త్ర విజ్ఞానం ఎంత ఉన్నా సంప్రదాయ విరుద్ధ భావనలు కలిగి ఉంటే మూర్ఖునితో సమానమని ఆయన భావన.

బిందువు బిందువు కలిసి సింధువైనట్టుగా భక్తుల మనుసులను కలిపి ధార్మిక సమాజాన్ని తయారు చేయాలన్నదే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. ఇందులో భాగంగానే పంచారామాల పాదయాత్ర, బదరీనాథ్, రుషికేష్ తదితర ప్రాంతాల్లో పాద యాత్రలు జరిపి, భక్తజనుల హృదయాల్లో నిలిచిపోయారు. ధర్మసమస్యలపై సర్వోన్నత అభిప్రాయాలు వ్యక్తం చేస్తూ పండితులకు, ఆధ్యాత్మిక ప్రముఖులకు గురువుగా నిలిచారు. శారదా పీఠానికే ఆయన పరిమితమై తన వద్దకు వచ్చే భక్తులకు మాత్రమే స్వామివారిగా నిలిచిపోకుండా, ప్రభుత్వ అధికారులకు, ప్రజా ప్రతినిధులకు, సమాజంలో వివిధ రంగాల్లో పని చేసే వారిని కార్యోన్ముఖులను చేసే గురుతర బాధ్యతను నిర్వర్తిస్తున్నారు. దేశాన్ని సవ్య దిశలో నడిపించాలన్న లక్ష్యంతో స్వామి కృషి చేస్తున్నారు. ధర్మానికి విఘాతం కలిగే అన్ని సందర్భాల్లోనూ స్వరూపానందేంద్ర ముందుండి అడ్డుకుంటారు. పత్రికలు ధర్మరక్షణలో భాగం పంచుకోవాలని స్వామి పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య సంగ్రామంలో మీడియాలో స్వేచ్ఛా పిపాసతో చెలరేగడంతోనే స్వాతంత్ర్యం సిద్ధించిందని తెలియజేస్తుంటారు. నాటిపత్రికలు జాతీయ భావనతో భారతదేశ దాస్యశృంఖలాలను ఛేదించేందుకు శ్రమించాయని, అదే రీతిలో ప్రస్తుతం ధర్మ సంరక్షణకు మీడియా పాటుపడాల్సి ఉందని ఆయన నిశ్చితాభిప్రాయం.

**సామాజిక సేవలో శారదాపీఠం**

శారదాపీఠం బోధలకే పరిమితం కాకుండా సామాజిక సేవకు కూడా పెద్దపీట వేస్తూ అనేక కార్యక్రమాలను నిర్వహిస్తోంది. ఉచిత వైద్యశిబిరాల ఏర్పాటుతో పేదల ఆరోగ్యాన్ని కాపాడుతూ, ప్రకృతి వైపరీత్యాలు సంభవించినవేళ బాధితులకు అన్నవస్త్రాలు అందజేస్తూ మానవ సేవే మాధవ సేవని చాటి చెబుతోంది. సేవలు విస్తరించే దృష్టితో శ్రీశైలం, హైదారాబాద్, గుంటూరు, ఒంగోలు, పార్వతీపురం, హైదారాబాద్ జంటనగరాల్లోనూ, అక్కడి ఫిలింసిటీలోనూ, వరంగల్, విజయవాడ, తిరుమల, కాశీ, రుషికేష్ ప్రాంతాల్లో శారదాపీఠం శాఖలు ఏర్పాటు చేశారు. ఈప్రదేశాల్లోని కొన్ని దేవాలయాలు కూడా శారదాపీఠం పాలిత ఆలయాలుగా వర్ధిలుతున్నాయి. ఒక జ్యోతి వేల జ్యోతులను వెలిగించినట్టు, అంధకారాన్ని తొలిగించి ప్రపంచమంతటికీ వెలుగు రేఖలు పంచుతున్న శ్రీశారదాపీఠం దేశవ్యాప్తంగా శాఖోపశాఖలుగా విస్తరించి ధర్మరక్షణకు పాటుపడుతోంది.

**దిగ్విజయంగా కార్తీకమాసాన్ని పూర్తి చేసుకున్న భక్తకోటికి శుభాకాంక్షలు**

*** శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామి**
**శారదాపీఠం : విశాఖపట్నం, శ్రీశైలం, హైదరాబాద్, గుంటూరు, ఒంగోలు, పార్వతీపురం, వరంగల్, విజయవాడ, తిరుమల**

**కార్తీక మాస శుభాకాంక్షలు...**

సకల జనులకు స్వామి వారి అనుగ్రహం ఉండాలని ఆశిస్తూ...



డాక్టర్ విశ్వనాథ్.డి
విశాఖ పట్నం

రాజధాని వార్తలు కలం

# అజరామరుడు జార్జి రెడ్డి

లౌకికవాదం, సమసమాజం స్థాపన కోసం జార్జిరెడ్డి సాగించిన పోరాటం దాదాపు ఐదు శతాబ్దాల అనంతరం కూడా యువతలో ఉత్తేజాన్ని నింపుతూనే ఉంటుంది. కింది కులాలు, చిన్న ఉద్యోగులు, కొత్త విద్యార్థులు సమస్యలపై జార్జ్ అలుపెరుగని పోరాటం చేశారు. జార్జ్ స్టడీ సర్కిళ్లు ఏర్పాటు చేసి విద్యార్థులకు చాలా విషయాలు చెప్పేవాడు. అంతర్జాతీయ రాజకీయాల నుంచి నూక్లియర్ ఫిజిక్స్ వరకూ ఎన్నో అంశాలపై ఆయనకు పట్టుండేదని సన్నిహితులు చెబుతారు. ఆయన పరీక్షా పేపర్లు దిద్దిన ముంబాయి ప్రొఫెసర్ ఫిజిక్స్ లెక్కలను ఇంత సులభంగా పరిష్కరించవచ్చా అని ఆశ్చర్యపోవడమే కాక, అతనిని చూడటం కోసం ఉస్మానియాకు వచ్చారంటే జార్జి రెడ్డి మేథోసంపత్తిని అర్థం చేసుకోవచ్చు.

మతతత్వ సంఘాలు, సమాజంలో అసమానతలు పెంచే పెత్తందార్లకు ఆయన రౌడీగానే కనిపించడంలో ఆశ్చర్యం ఏముంది? దేశ విభజన అనంతరం చెలరేగిన హింసను అణచి వేసేందుకు మహాత్మాగాంధీ అనేక ప్రాంతాలు సందర్శించడం ఇష్టంలేని మతతత్వశక్తులు ఆయనను కాల్చి చంపిన విషయం దేశ ప్రజలకు తెలియంది కాదు. లౌకిక వాదానికే పెద్ద పీట వేస్తున్న ప్రథమ భారత ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూపై ఐదుసార్లు దాడికి పాల్పడ్డారని అప్పటి హెూం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ పార్లమెంటులో తెలిపారు. అధికారాన్ని, ఆధిపత్యాన్ని వదులుకోవడానికి ఇష్టపడని వర్గానికి కంటగింపుగా మారడం వల్లే జార్జిరెడ్డిని అన్యాయంగా హతం చేశారని ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని ప్రతి అణువు సాక్షమిస్తుంది. అర్ధ శతాబ్దం కిందట చనిపోయిన పాతికేళ్ల యువకుడిని విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవడం దేశ మత అహంకారులను అతిగా చికాకు పెడుతున్న విషయం.

జార్జిరెడ్డిపై అప్పుడు కొనసాగిసాగించిన పైశాచికత్వం ఇంకా అనేక విశ్వవిద్యాలయాల్లో ఇప్పటికీ కొనసాగుతూనే ఉంది. హైదరాబాద్ సెంట్రల్ వర్సిటీలో జరిగిన రోహిత్ వేముల ఆత్మహత్య, ఢిల్లీ సెంట్రల్ వర్సిటీలో హిందూ మత శక్తుల దాడి తర్వాత ఆచూకీ లభించని నజీబ్ అహ్మద్‌లు ఇందుకు ఉదాహరణగా నిలుస్తారు. దేశవ్యాప్తంగా దళితులు,బీసీలు, మైనార్టీలపై ప్రతిరోజూ దాడులు జరుపుతున్నప్పటికీ మాట్లాడని మతవాదులు జార్జిరెడ్డిని రౌడీగా వర్ణించడానికి ముందుంటారు.

చిత్తూరు జిల్లాకు చెందిన చల్లా రఘునాథ రెడ్డి, కేరళకు చెందిన లీలా వర్గీస్‌ల ఐదుగురు సంతానంలో జార్జ్ రెడ్డి ఒకరు. చిన్నప్పుడే ఆయన తన తండ్రిని కోల్పోయారు. తల్లి ఉపాధ్యాయురాలు. 1962లో ఆ కుటుంబం హైదరాబాద్ వచ్చి స్థిరపడింది. హైదరాబాద్‌లోని సెయింట్ పాల్ స్కూల్లో జార్జ్ చదువు మొదలైంది. పీయూసీ (ప్రీ యూనివర్సిటీ కోర్సు - ప్రస్తుత ఇంటర్ వంటిది) ఉమ్మడి రాష్ట్రంలోనే రెండో ర్యాంకు తెచ్చుకున్నారు. డిగ్రీ నిజాం కాలేజీలో చదివారు. పీజీ (ఎమ్మెస్సీ ఫిజిక్స్) ఉస్మానియాలో చదివారు. ఉస్మానియాలో ఆయన ఎమ్మెస్సీ ఫిజిక్స్ గోల్డ్ మెడలిస్ట్. పీహెచ్‌డీ కోసం ఉస్మానియాలోనే చేరారు. జార్జ్‌కి టాటా ఇన్‌స్టిట్యూట్ ఫర్ ఫండమెంటల్ రీసెర్చ్‌లో కూడా సీటు వచ్చినా ఆయన చేరలేదు. ఆయనకు మలయాళం, ఇంగ్లిష్ మాత్రమే వచ్చు. కేవలం చదువులోనే కాదు, ప్రపంచంలోని రాజకీయ పరిణామాలను జార్జి నిషిధంగా పరిశీలించేవారు. ఆయన నిరంతర అధ్యయనశీలి. తన సమయాన్ని ఎక్కువగా లైబ్రరీలోనే గడిపేవారు.

ఆయన బహుముఖ ప్రజ్ఞాశాలి, మేథావి, చదువులో మేటి, ఫైటర్, బాక్సింగ్ చాంపియన్. జార్జ్ కింది కులాల నుంచి వచ్చిన విద్యార్థులతో కలసిపోయేవాడని అతన్ని గురించి తెలిసిన వారంతా చెబుతుంటారు. పెద్ద కులాలవారు ఆధిపత్య ధోరణి చూపించినప్పుడు సహించేవాడు కాదని, వర్సిటీలో చిరుద్యోగుల తరపున కూడా జార్జ్ మాట్లాడేవాడని దీంతో అందరికీ ఆప్తుడయ్యాడని సన్నిహితులు వివరిస్తారు. పేదల బాధలు చూసి చలించేవాడని, కారణం లేకుండా జార్జ్ ఎవర్నీ కొట్టలేదని, కానీ తప్పు ఉంటే ఎంతటి వారినైనా ఎదిరించేవాడంటారు. జార్జి నిరంతరం అధ్యయన శీలి. ఒకవేళ మరణించకుండా ఉండుంటే ఒక గొప్ప విప్లవకారుడు లేదా నోబెల్ బహుమతి గ్రహీత అయ్యిండేవాడు అని అతని స్నేహితులు చెబుతారు. **సమాజంలో అసమానతలు ఉన్నంత కాలం వాటిని పారద్రోలేందుకు జార్జిరెడ్డి స్ఫూర్తినిస్తూనే ఉంటారు.**

పుత్రోత్సాహము తండ్రికి
పుత్రుడు జన్మించినపుడె పుట్టదు జనులా
పుత్రుని గనుగొని పొగడగ
పుత్రోత్సాహంబు నాడు పొందుర సుమతీ!




**శ్రీగిరిపురం -నగరంలోని శ్రీలక్ష్మీ పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానము నందు మెడికల్ క్యాంప్ నిర్వహించారు. శ్రీ నిమ్మగడ్డ హరనాధబాబు - స్వర్ణకుమారి అమెరికా గార్ల జ్ఞాపకార్థం ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించారు. డా॥ నిమ్మగడ్డ ఉపేంద్రనాథ్ (ఎన్ఆర్ఐ మెడికల్ కాలేజీ అధ్యక్షులు) ఈ వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ముఖ్య అతిధిగా ఎన్ఆర్ఐ హస్పటల్స్ మెడికల్ సూపరిటెండెంట్ డా॥ తుమ్మల నాగేశ్వరరావు పాల్గోన్నారు.**

# శాంతిగిరి ఆశ్రమం







**రాజధాని వార్తలు, విశాఖ :** కేరళకు చెందిన శాంతిగిరి ఆశ్రమానికి ఒక్క ప్రత్యేకత ఉంది. అధ్యాత్మికతో పాటు ఆరోగ్యమార్గాని చూపుతూ "నవ ఆరోగ్యధర్మ సిద్ధాంతం" అనే వినూత్న పద్ధతిని ప్రవేశపెట్టారు. శాంతిగిరి ఆశ్రమం వ్యవస్థాపకులు నవజ్యోతి శ్రీ కరుణాకర గురు. నవజ్యోతి శ్రీ కరుణాకర గురు సొంత గ్రామము కేరళలోని చందిరూరు. బాల్యమునుంచే ఆధ్యాత్మికతను సాధన చేస్తూ కౌమారావస్థలో శ్రీ నారాయణ గురువు ఆశ్రమములో కొంత కాలం ఆశ్రమం పొంది "ఒకే కులం,ఒకే మతం, ఒకే దేవుడు, అదే మానవత్వం" అనే గురువు నివాదంతో అధ్యాత్మక, సామాజిక సంస్కరణాలకు బీజం నాటింది. తన జీవిత లక్ష్యంలో స్పష్టత వచ్చింది. శాంతిగిరి ఆశ్రమం ఇప్పుడు ఒక్క ఆధ్యాత్మిక మరియు స్వచ్ఛంద సంస్థ. నవజ్యోతి శ్రీ కరుణాకర గురు 1964లో ఒక్క పూరిగుడిసెలో శాంతిగిరి ఆశ్రమం స్థాపించి ఎన్నో సేవాకార్యక్రమాలతో అభివృద్ధి పొంది ఇప్పుడు ఆయుర్వేద మరియు సిద్ధ వైద్యశాలలు నెలకొల్పారు.

**మనిషిని బతకడానికి ఆహారం, ఆరోగ్యానికి వైద్యం, జీవన సార్థకతకు ఆధ్యాత్మికత ఎంతో ముఖ్యం. 'అన్నదానం','ఆతురసేవనం', మరియు 'ఆత్మ బోదనం' అనే ఈ మూడు అంశాలు శాంతగిరి ఆశ్రమానికి మూల స్తంబాలు.** ప్రకృతి అందాలతో రమనీయమైన దేవతల నివాసం కేరళలోని రాజధాని తిరువనంతపురం నుంచి 20 కిలోమీటర్లు దూరంలో పోథన్కోడ్ అనే స్థలం దగ్గర వంద ఎకరాల పచ్చని విస్తీర్ణంలో వెలసిన శాంతగిరి ఆశ్రమం ప్రపంచ ప్రఖ్యాతి చెందినది. "లౌకిక ఆధ్యాత్మికత" మరియు "సాంస్కృతిక సామరస్యం" అనే రెండు నినాదాలతో లోక కళ్యాణానికి నవజ్యోతి శ్రీకరుణాకర గురు ఒక నిదర్శనంగా నిలిదారు.

అన్నదానం మహాదానం అన్న అన్నసంకల్పంతో శాంతిగిరి ఆశ్రమంలో వచ్చే ప్రతి ఒక్కరికి ఆహారం అందచేయడం జరుగుతుంది. అదే విధంగా ఆతుర సేవనం అనే మహాత్కార్యం తలపెట్టి ఇప్పుడు వందకు పైగా ఆయుర్వేద మరియు సిద్ధ వైద్యలలు దేశ నలుమూలలూ వ్యవస్థాపించబడినది. కారుణ్యం అనే బృహసంకల్పంతో పేద వారికి ఆరోగ్య సేవలు అందించడం శాంతిగిరి ఆశ్రమం యొక్క ప్రత్యేకత. శాంతిగిరి ఆశ్రమంవారి ఆరోగ్య విభాగంలో ఆయుర్వేద కళాశాల మరియు సిద్ధ కళాశాల, "మొబైల్ క్లినిక్" "పంచకర్మ శిక్షణ" లాంటి సేవా కార్యక్రమాలు విజయవంతంగా జరుగుచున్నవి. అంతే కాకుండా, మాంగళ్యనిది (వివాహ సహకారణ), కరుణాలయం (పేద మరియు వృద్దులకు నివాస సౌకర్యం), విద్యానిధి, వాసశ్రీ (నిరుపేదలకు గృహాలు), మరియు హరితాశ్రీ, జలనిధి లాంటి ఎన్నో కార్యక్రమాలు శాంతిగిరి ఆశ్రమం విజయవంతంగా చేపట్టుతోంది.

## ఫ్లై ఓవర్ ప్రమాదం: కుబ్రా బేగంకు వెంకట్రామిరెడ్డి చేయూత



**రాజధాని వార్తలు, అనంతపురం :** వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి మంచి మనసును చాటుకున్నారు. హైదరాబాద్‌లోని బయో డైవర్సిటీ ఫ్లైఓవర్ వద్ద శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన కుబ్రా బేగం (23)కు చేయూత అందించారు. లెటర్ ఆఫ్ క్రెడిట్ కింద బాధిత యువతికి హైదరాబాద్‌లో మెరుగైన చికిత్సలు అందిస్తున్నారు. అలాగే బాధితురాలికి సీఎం రిలీఫ్ ఫండ్ విడుదలయ్యేలా అధికారులతో సంప్రదింపులు జరిపారు.

అనంతపురంనకు చెందిన కుబ్రా బేగం శనివారం హైదరబాద్‌లోని ఓ కంపెనీకి ఇంటర్వ్యూకు హాజరై సెలక్ట్ కూడా అయింది. ఈ వార్తను సెల్‌ఫోన్‌లో అనంతపురంలో ఉన్న తండ్రితో పంచుకుంటున్న సమయంలోనే రోడ్డు ప్రమాదం జరిగింది. ప్రస్తుతం ఆస్పత్రిలో ఒంటినిండా గాయాలతో చావుబతుకులతో పోరాడుతోంది. గచ్చిబౌలిలోని కేర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. ప్రమాదంలో కుబ్రా వెన్నెముక దెబ్బతిందని, ఆపరేషన్ కోసం రూ. 6లక్షలు ఖర్చు అవుందని వైద్యులు చెప్పారు.

## దీప్తిశ్రీని చంపేసిన సవతి తల్లి



**రాజధాని వార్తలు, కాకినాడ :** తూర్పుగోదావరి జిల్లా కాకినాడలో అపహరణనకు గురైన బాలిక సూరాడ దీప్తిశ్రీ ఐసాని(7)ని ఆమె సవతి తల్లి శాంతికుమారి హత్య చేసినట్టు పోలీసులు తేల్చారు. దీప్తిశ్రీ మృతదేహాన్ని ఉప్పుటేరు కాలువ నుంచి వెలికితీయించారు. గోనె సంచిలో మూటకట్టి పడేసిన చిన్నారి మృతదేహాన్ని పోస్ట్‌మార్టం కోసం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నయీం అస్మీ విలేకరులతో మాట్లాడుతూ.. శాంతికుమారి ఒంటరిగానే దీప్తిశ్రీని హత్యచేసినట్టు వెల్లడించారు.

## ఫిట్ ఇండియా స్కూల్ గ్రేడింగ్ పీఎం మోడీ

(మొదటిపేజీ తరువాయి)

ప్రధాని మోదీ వీరిని మన్ కీ బాత్‌లో ప్రశంసిం చారు. వీరు తీరానికి 100 మీటర్ల దూరంలో సుముద్రగర్భం లోపలికి వెళ్లి అక్కడ పేరుకుపోయిన ప్లాస్టిక్‌ను తొలగిస్తున్నారని, రెండు వారాల్లో 4 వేల కేజీల ప్లాస్టిక్‌ను తొలగించినట్లు తనకు తెలిసిందని ప్రధాని వివరించారు. ఈ ప్రక్రియలో స్కూబా డైవర్లకు స్థానికులు సహకరిస్తున్నారని, వీరి చిరు ప్రయత్నం ఇప్పుడు ఉద్యమంగా మారుతోందన్నారు.

**మాతృభాషను విస్మరించకూడదు**

అమ్మభాషతోనే అభివృద్ధి సాధ్యమన్నారు మోదీ. ఐక్య రాజ్య సమితి కూడా మాతృభాషల ప్రాధాన్యాన్ని గుర్తించిందని... అందుకే ఈ ఏడాదిని 'అంతర్జాతీయ మాతృభాషల సంవత్సరం'గా ప్రకటించిందని గుర్తు చేశారు. ఉత్తరాఖండ్‌లోని దారుచులా ప్రాంతంలో రంగ్ జాతి ప్రజలు లిపి లేని తమ భాష 'రంగ్లో' ను పరిరక్షించేందుకు చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు ప్రధాని. పదివేల వరకు ఉండే ఆ జాతి ప్రజలు వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేసుకుని మరీ భాషాభివృద్ధికి పాటుపడుతున్నారని కొనియాడారు. ఇది అందరికీ సూర్తి కావాలని, ఎవరి భాషను వారు, వారి యాసతో ఉపయోగించడం ప్రారంభించాలని మోడి సూచించారు. **ఎంత అభివృద్ధిని సాధించినా మాతృభాషను విస్మరిస్తే దానికి అర్థం ఉండదని మోడి పేర్కొన్నారు.**

## ఇడుపులపాయ టూరిజం సర్క్యూట్‌పై సీఎం జగన్

(మొదటిపేజీ తరువాయి)

పైలెట్ ప్రాజెక్టుగా పనులు ప్రారంభించాలని ఆదేశించారు. ఈ ప్రాజెక్టుకు అవసరమైన సహాయాన్ని పులివెందుల ఏరియా డెవలప్‌మెంట్ ఏజెన్సీ(పాడా) నంచి తీసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా పులిచింతలలో వైఎస్సార్ ఉద్యానవనం ప్రణాళికను, విశాఖపట్నంలో లుంబినీ పార్క్ అభివృద్ధిని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఇదే తరహాలో పోలవరం వద్ద కూడా పార్క్ రూపొందించాలని అధికారులకు సూచించారు.





Buona Dolce
DH Foods Private Limited
1-2-60/2, JKC Nagar, Near JKC College Road,
GMC No.3-82, Guntur, A.P - 522006.
www.dhfoods.in
Neeli Satya Aravinda Kumar
+91 9440518653
info@dhfoods.in

Andhra Pradesh State Skill Development Corporation
Skill Connect Drive at Prakasam
Skill AP APSSDC

| Name of the Company | Job Role | Qualification | Age & Gender | Salary | Work Location |
|---|---|---|---|---|---|
| Hetero Drugs | Production trainee, QA&QC | 10th, ITI, BSc (chemistry) | 18- 28 Yrs Male | 10k to -15k | Hyderabad |
| Swiggy | Delivery Boys | 10 th | 19- 29 yrs Male | 16k + free room+ free food | Hyderabad |
| Amara Raja Batteries | Machine Operator | 10 th | 18-30 yrs Female | 9k + Subsidised Food + Room | Chittoor |

Date: 27-11-2019
Venue :
Geethanjali Degree College, Darsi, Prakasam District
For more details pl. contact : 8125215216
apssdc.in | AP State Skill Development | AP_Skill | 1800-425-2422




WiMLDS Amaravati Chapter at SRM AP founders: Sowjanya Naidu Nelli, Abirami Ravishankar and Aakanksha Chouhan
http://wimlds.org/about-the-amaravati-team/
http://wimlds.org/
Twitter : WiMLDS_AMVT
Instagram : wimldsamaravati


Andhra Pradesh Non Resident Telugu Society
(An entity of the Govt. of AP)
APNRTS

PhyCARE Solutions
OFF CAMPUS PLACEMENT DRIVE
26th Nov 2019 From 10 AM - 4 PM

Placements In:
Medical Coding - INR 10,000 (100 Positions)
Account Receivables - INR 10,000 (50 Positions) Night Shifts

We Train Place

Transportation, Dinner and midnight snacks provided for Night Shifts
Eligibility: Non Engineering & Pharma Background 2016 - 2019 Passed outs
Job Location: Vijayawada

Interview Location: Vignan Pharmacy College, Vadlamudi, Guntur.

training@apnrts.com | /APNRTSOCIETY
www.apnrts.ap.gov.in | /APNRTSOfficial
24/7 APNRTS హెల్ప్ లైన్ +91 863 234 0678 | +91 85000 27678

# కెనడా కొలువులో భారత సంతతి మహిళ

**కెనడాలో కొత్త ప్రభుత్వం కొలువు తీరింది. ఆ దేశ ప్రధానిగా జస్టిన్ ట్రూడో వరుసగా మూడోసారి పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ క్రమంలో తన మంత్రివర్గంలో నలుగురు భారతీయ సంతతికి చెందిన వారిని చేర్చుకున్నారు. ఈ పదవితో వాస్తవ హిందువులు, లేదా భారతీయులు సంకుచితులు కారని, కుల,మత భావాలకు అతీతంగా మానవత్వంతో పనిచేస్తారన్న నమ్మకాన్ని ప్రపంచవాసులకు తెలియచేయ డానికి వారు ఒక అవకాశంగా భావించాలని కోరుకుందాం.**

కెనడా దేశ చరిత్రలో ఇప్పటివరకు హిందూ మహిళ మంత్రిపదవిని అలంకరించలేదు. దీంతో భారతమూలాలున్న టొరంటో వర్సిటీ ప్రొఫెసర్ అనితా ఆనంద్ ప్రజాసేవలు, సేకరణ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన ఆమె కొత్త రికార్డుకు కారణమయ్యారు. ఇటీవల పార్లమెంటుకు ఎన్నికైన ఆమె ఇంతకు ముందు న్యాయశాస్త్ర అధ్యాపకురాలిగా వ్యవహరించారు. యాభై ఏళ్ల అనిత తల్లిదండ్రులు భారత్ కు చెందిన వారు. పార్లమెంటు (హౌస్ ఆఫ్ కామన్స్ సభ)కు తొలిసారి ఎన్నికైన ఆమె, మొదటిసారే మంత్రివర్గంలో చోటు దక్కించుకోగా,ఆమెతో పాటు మరో ముగ్గురు భారత సంతతికి చెందిన సిక్కులు మంత్రులుగా పదవీ బాధ్యతలు చేపట్టారు. వారిలో 49 ఏళ్ల హర్జిత్ సజ్జన్, 42 ఏళ్ల నవదీప్ భైన్స్. 39 ఏళ్ల బర్దీష్ ఛగ్గర్ ఉన్నారు. జస్టిన్ ట్రూడో తన మంత్రివర్గంలో 37 మందికి అవకాశం కల్పించగా, అందులో నలుగురు భారత మూలాలున్న వారు కావటం గమనార్హం.



## ఫ్చ్..పండుగలన్నీ వీకెండ్స్‌లోనే

**రాజధాని వార్తలు, అమరావతి :** వచ్చే ఏడాదికి చెందిన సెలవుల్ని రాష్ట్ర ప్రభుతం జారీ చేసింది. కొన్ని సెలవులు తప్పించి, మిగిలిన అన్ని సెలవులు కామన్ గానే ఉంటాయి. వచ్చే ఏడాదికి సంబంధించిన సెలవుల విషయానికి వస్తే.. ఈసారి అందరికి నీరసం కలిగించే పరిస్థితి. పండుగలన్నీ ఎక్కువ శని, ఆదివారాలే వచ్చాయి. పలుశాఖలకు చెందిన ప్రభుత్వ ఉద్యోగులతో పాటు ఐటీ ఉద్యోగులకు సైతం శని, ఆదివారాల్లో సెలవులే. సాధారణ సెలవులు 28 కాగా,ఐచ్ఛిక సెలవులు 20 ఉన్నాయి.

బక్రీద్, ఆగస్టు 15, వినాయకచవితి, బతుకమ్మ ,దుర్గాష్టమి బాక్సింగ్ డే ,దీపావళి (రెండో శనివారం) శనివారాల్లో రాగా, జనవరి 26, మొహ్రరం, దసరాలు ఆదివారాలు వచ్చాయి. మహ శివరాత్రి, గుడ్ ఫ్రైడే, గాంధీజయంతి, మిలాద్ - ఉన్ - నబి క్రిస్మస్‌లు శుక్రవారం వచ్చాయి. ఎక్కువ సెలవులు తమకు వచ్చే వీకెండ్స్ లో రావటం విద్యార్థులకు కూడా నిరాశ కలిగించేదే.

## అమరావతిలో 28న బాబు పర్యటన



**నిర్మాణాల పరిశీలన.. ప్రజలు, రైతులతో చర్చ**

**రాజధాని వార్తలు, అమరావతి :** తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు ఈ నెల 28వ తేదీన రాజధాని అమరావతిలో పర్యటించనున్నారు. అమరావతిలో తమ ప్రభుత్వం ఉండగా చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, నిర్మాణంలో ఉన్న భవనాలు, దాదాపుగా పూర్తయ్యే స్థాయిలో ఉన్న నిర్మాణాలను సందర్శించనున్నారు. సగం పూర్తయిన నిర్మాణాలు, దాదాపుగా పూర్తయిన నిర్మాణాలు అన్నింటినీ పరిశీలించనున్నారు. అదే సమయంలో రాజధాని ప్రాంత గ్రామాల ప్రజలు, రైతులతోనూ మాట్లాడనున్నారు. మరోవైపు సోమవారం నుంచి బుధవారం వరకూ చంద్రబాబు కడప జిల్లాలో పర్యటించనున్నారు. ఆ జిల్లాలోని అన్ని నియోజకవర్గాల సమీక్షలు నిర్వహిస్తారు.

## నెల్లూరులో మంత్రి అనిల్ పర్యటన



**రాజధాని వార్తలు, నెల్లూరు :** ఏపీ జలవనరుల శాఖ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ నెల్లూరులో పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ నగరంలోని అన్ని సమస్యలను ఏడాదిలోపు పరిష్కరిస్తామన్నారు. ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి రెండు, మూడు ఫ్లై ఓవర్ల నిర్మాణం కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామన్నారు. నెల్లూరులో రూ. 40 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలకి టెండర్లు పిలవబోతున్నామని మంత్రి అనిల్ కుమార్ పేర్కొన్నారు.

# 'స్వచ్ఛ' తిరుపతి

- స్వచ్ఛ సర్వేక్షణ్ 2019'లో తిరుపతికి ఎనిమిదో స్థానం
- టాప్ 200లో ఏపీలోని మొత్తం 17 పట్టణాలకు స్థానం
- దేశవ్యాప్తంగా ఆరో స్థానంలో ఆంధ్రప్రదేశ్



**రాజధాని వార్తలు, అమరావతి :** దేశవ్యాప్తంగా పట్టణాల్లో 'స్వచ్ఛ భారత్' అమలు తీరును తెలియజేసే స్వచ్ఛ సర్వేక్షణ్ - 2019 సర్వేలో ఆంధ్రప్రదేశ్ స్థానం దక్కించుకుంది. మొదటి 10 స్థానాల జాబితాలో తిరుపతి పట్టణానికి చోటు దక్కింది. 2019 జనవరిలో కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ స్వచ్ఛ సర్వేక్షణ్- 2019 పేరిట ఈ సర్వే నిర్వహించింది. దేశవ్యాప్తంగా 4,237 పట్టణాల్లో 6.53 లక్షల మంది ప్రజల అభిప్రాయాలు తెలుసుకుంది. పరిశుభ్రతపై నిర్వహించిన అతిపెద్ద సర్వేగా ఇది ప్రపంచ రికార్డు సృష్టించింది. సర్వే వివరాలను కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ తాజాగా ప్రకటించింది. ఈ సర్వేలో దేశవ్యాప్తంగా ఆంధ్రప్రదేశ్ ఆరో స్థానంలో నిలిచింది. 2017లో పనితీరు ఆధారంగా 2018లో ప్రకటించిన సర్వేలో మొదటి స్థానంలో నిలిచిన ఆంధ్రప్రదేశ్ 2018లో పనితీరు ఆధారంగా ప్రకటించిన 2019 అవార్డుల్లో 6వ స్థానానికి పడిపోయింది.

జాతీయ స్థాయిలో ప్రజల నుంచి వచ్చిన ఫీడ్ బ్యాక్‌లో మంచి మార్కులు పొందిన చిన్న పట్టణాల విభాగంలో తిరుపతి మొదటి స్థానంలో నిలిచింది. మొత్తం 44,639 మంది నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకోవడమే కాకుండా మొత్తం 5,000 మార్కులకు గాను 4,025 మార్కులు సాధించి తిరుపతి మొదటి స్థానంలో నిలిచింది. తిరుపతిలో చాలామంది స్వచ్ఛ భారత్‌పై అవగాహన ఉందని చెప్పడమే కాకుండా పట్టణంలో పరిశుభ్రతపై సంతృప్తి వ్యక్తం చేశారు. గతేడాదితో పోలిస్తే ఇక్కడ పరిశుభ్రత పెరిగిందని పేర్కొన్నారు. కానీ, దీనికి భిన్నంగా మొత్తం అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుంటే గతేడాదితో పోలిస్తే తిరుపతి రెండు ర్యాంకులు దిగజారి 8 స్థానంలో నిలవడం గమనార్హం.

**టాప్ 100లో ఐదు పట్టణాలు**

2018 సర్వేలో 6వ స్థానంలో ఉన్న తిరుపతి 2019లో 8వ స్థానానికి పడిపోయింది. ఈ ఏడాది సర్వేలో టాప్-100లో ఆంధ్రప్రదేశ్ నుంచి ఐదు పట్టణాలకు చోటు లభించగా, టాప్-200లో 17 పట్టణాలకు చోటు దక్కింది.

# మార్చి 31 నాటికి స్థానిక సంస్థల ఎన్నికలు

- వచ్చే ఏడాది జనవరి మొదటి వారానికల్లా రిజర్వేషన్ల ఖరారు పూర్తి
- జనవరి 10వ తేదీకల్లా వివరాలను ఎన్నికల సంఘానికి పంపుతాం
- హైకోర్టుకు నివేదించిన అడ్వొకేట్ జనరల్



**రాజధాని వార్తలు, అమరావతి :** స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ కంటే ముందు పూర్తి చేయాల్సిన విధివిధానాలను రాష్ట్ర ప్రభుత్వం గురువారం హైకోర్టు ముందుంచింది. 2020 జనవరి మొదటి వారం నాటికి పంచాయతీల పునర్విభజన, రిజర్వేషన్ల ఖరారు తదితర ప్రక్రియలను పూర్తి చేస్తామని నివేదించింది. జనవరి 10వ తేదీ కల్లా ఆ వివరాలన్నింటినీ రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు పంపుతామంది. మార్చి 31వ తేదీకల్లా పంచాయతీ ఎన్నికలను పూర్తి చేస్తామని వివరించింది. ఈ వివరాలను హైకోర్టు పరిగణనలోకి తీసుకుంది. జనవరి 3వ తేదీ కల్లా పునర్విభజన, రిజర్వేషన్ల ఖరారు ప్రక్రియను పూర్తి చేసి, వీలైనంత త్వరగా ఎన్నికలను పూర్తి చేస్తారని ఆశిస్తున్నామని పేర్కొంది. తదుపరి విచారణను జనవరి 3వ తేదీకి వాయిదా వేసింది. ఈ మేరకు ప్రధాన న్యాయమూర్తి (సీజే) జస్టిస్ జితేంద్ర కుమార్ మహేశ్వరి, న్యాయమూర్తి జస్టిస్ జి.శ్యాంప్రసాద్‌లతో కూడిన ధర్మాసనం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది.

పంచాయతీల గడువు ముగిసినా ఎన్నికలు నిర్వహించకుండా, ప్రత్యేకాధికారులను నియమించడం రాజ్యాంగ విరుద్ధమని, వెంటనే ఎన్నికలను నిర్వహించేలా ఆదేశాలు ఇవ్వాలంటూ న్యాయవాది తాండవ యోగేష్ హైకోర్టులో పిల్ దాఖలు చేశారు. ఇదే అంశంపై మరో వ్యక్తి కూడా పిల్ వేశారు. ఈ వ్యాజ్యాలపై గురువారం సీజే నేతృత్వంలోని ధర్మాసనం విచారణ జరిపింది. ఈ సందర్భంగా సీఎస్ నీలం సాహ్ని దాఖలు చేసిన అఫిడవిట్‌ను అడ్వొకేట్ జనరల్(ఏజీ) శ్రీరామ్ ధర్మాసనం ముందుంచారు. మూడు నెలల్లో పంచాయతీ ఎన్నికలు పెట్టాలంటూ 2018 అక్టోబర్ 23న ఇచ్చిన ఉత్తర్వులను అమలు చేయలేకపోయినందుకు నీలం సాహ్ని కోర్టును క్షమాపణలు కోరారు. స్థానిక సంస్థలకు రాజ్యాంగం ప్రకారం ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఏజీ శ్రీరామ్ వివరించారు. జనవరి మొదటి వారానికల్లా పంచాయతీల పునర్విభజన, రిజర్వేషన్ల ఖరారును పూర్తి చేస్తామని తెలిపారు. జనవరి 10కల్లా ఆ రిజర్వేషన్లను రాష్ట్ర ఎన్నికల సంఘానికి తెలియచేస్తామన్నారు.

## పెద్దల సిద్ధాంతాలను కాపాడుకోవాలి



**రాజధాని వార్తలు, విజయవాడ :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నవరత్నాల పథకాలతో సుభిక్ష పాలన అందిస్తున్నారని తెలుగు అకాడమీ చైర్‌పర్సన్ నందమూరి లక్ష్మీపార్వతి అన్నారు. విజయవాడలో ఆదివారం జరిగిన ఏపీ రాష్ట్ర చాత్తద శ్రీ వైష్ణవ సంఘ సభ్యుల ఆత్మీయ సమ్మేళనం, కార్తీక వన మహోత్సవ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ.. ఐక్యమత్యం, అనుబంధంతో కార్తీక మహోత్సవం నిర్వహించడం శుభపరిణామన్నారు. పెద్దల సిద్ధాంతాలను కాపాడుకోవాలని లక్ష్మీపార్వతి పిలుపునిచ్చారు. రామానుజచార్యులు అష్టాక్షరీ మంత్రం అందరికీ అందించారన్నారు. ఈ కార్యక్రమంలో చిలకలూరిపేట ఎమ్మెల్యే విడదల రజనీ, 13 జిల్లాల చాత్తద శ్రీ వైష్ణవుల సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ఏపీలో ఇళ్ల పట్టాల పంపిణీకి కార్యాచరణ



**రాజధాని వార్తలు, అమరావతి :** రాష్ట్రంలో ఇళ్ల పట్టాల పంపిణీకి ప్రభుత్వం కార్యాచరణ సిద్ధం చేసింది. ఇప్పటివరకు 20 లక్షల మంది లబ్ధిదారులను గుర్తించారు. అర్హులైన వారికి ఇళ్ల పట్టాల కోసం 40 వేల ఎకరాల భూమి అవసరం అవుతుందని అంచనా వేశారు. అయితే ప్రభుత్వ భూమి సుమారు 22 వేల ఎకరాలు మాత్రమే అందుబాటులో ఉండడంతో 18 వేల ఎకరాల ప్రైవేటు భూమి కొనుగోలు చేయాలని నిర్ణయించారు.

ప్రైవేటు భూముల కొనుగోలుకు రూ.8 వేల కోట్ల నుంచి రూ.10 వేల కోట్ల ఖర్చవుతుందని అంచనా. భూమి కొనుగోలు కోసం రుణం తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది. ఎల్ఐసీ హౌసింగ్ ఫైనాన్స్ సంస్థ ద్వారా రుణం తీసుకోవాలని యోచిస్తున్నారు. రూ.10 వేల కోట్ల రుణం ఇచ్చేందుకు ఎల్ఐసీ హౌసింగ్ ఫైనాన్స్ కూడా సుముఖత వ్యక్తం చేసినట్టు తెలుస్తోంది.

## 'ఆర్థికంగా ఇబ్బందైనా లక్ష్యం కోసం పనిచేస్తున్నారు'

**రాజధాని వార్తలు, గుంటూరు :** మద్య నిషేధంపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కృతనిశ్చయంతో ఉన్నారని హోంమంత్రి మేకతోటి సుచరిత అన్నారు. ఆర్థికంగా ఇబ్బంది అయినప్పటికీ మద్య నిషేధమే లక్ష్యంగా పనిచేస్తున్నారని కొనియాడారు. ప్రజాసంకల్ప పాదయాత్ర సమయంలో ఎంతోమంది మహిళలు మద్యంపై వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఫిర్యాదు చేశారని, సీఎం అయ్యాక ఆయన ఆ దిశగా చర్యలు చేపట్టారని వెల్లడించారు. విమోచన కమిటీలో లక్ష్మణరెడ్డికి బాధ్యతలు అప్పగించారని హోంమంత్రి తెలిపారు.

**రాజధాని వార్తలు పత్రికను ఆన్‌లైన్‌లో...**
www.rajadhanivartalu.com
youtube/rajadhanivartalu
twitter/rajadhaniv
9440662699












## రాజధాని క్లాసిఫైడ్స్

రాయపూడి
చైతన్యగోదావరి గ్రామీణ బ్యాంక్
ఫోన్ : 08645-244266

మందడం
ఎస్.ఆర్.కె.గ్రాండ్ రెస్టారెంట్
ఫోన్ : 9553023388

మందడం
హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్
ఫోన్ : 8008685824

మల్కాపురం
స్వాగత్ మెస్ ప్యూర్‌వెజ్
ఫోన్ :90329 58580

చినకాకాని
ఎన్ఆర్ఐ మెడికల్ కాలేజీ & జనరల్ హాస్పిటల్
ఫోన్ : 08645-230101

ఐనవోలు
విఐటీ యూనివర్సిటీ
ఫోన్ : 0863 2370444

నీరుకొండ
ఎస్ఆర్ఎమ్ యూనివర్సిటీ
ఫోన్ : 0863 2343000

మంగళగిరి
శ్రీ పూజిత హెయిర్ అండ్ బ్యూటీ
ఫోన్ : 799301511

మంగళగిరి
శ్రీదుర్గా డిజైనర్స్ (లేడీస్ టైలర్స్)
ఫోన్ : 9959308664

నూతక్కి
కొత్తపల్లి రామయ్య చారిటబుల్ ట్రస్ట్
నూతక్కి, మంగళగిరి మండలం, గుంటూరు జిల్లా,
సెల్ : 9182155644

మంగళగిరి,
అరుణోదయ హెచ్.పి. గ్యాస్ఏజన్సీ హుస్సేన్ కట్ట వద్ద, 9848111905

విజయవాడ
నవీన డెంటల్ & ఇంప్లాంట్ కేర్
ఫోన్:7893187172

విజయవాడ
న్యూఫేస్ క్లీనిక్
డా॥మేహబూబ్
ఫోన్ : 9849122788

**సాగర్ బోర్ వెల్స్**
సరసమైన ధరలకు మీరు మెచ్చే విధంగా మీ నీటి అవసరాలను తీర్చేందుకు 4 3/4, 6 1/2, రొటరీ, రిగ్గ్ బోర్లు వేయబడును
ప్రొ॥ మల్లవరపు రమేష్ బాబు
మంగళగిరి
7981075683, 9652246869

విజయవాడ
అష్రఫ్ మెటర్నిటీ & ఇ.ఎన్‌టి
డా॥ రెహమాన్
ఫోన్ : 0866-2475087

విజయవాడ
శ్రీమానస సైకియాట్రిక్
డా॥ అయోధ్య ఆర్.కె
ఫోన్:0866-2436647

విజయవాడ
ఆంధ్ర హస్పటల్,
డా॥శ్రీమన్నారాయణ
ఫోన్ : 9177219900

గుంటూరు
న్యూసిటి లింబ్ సెంటర్
ఫోన్ : 9951066705

విజయవాడ
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం లిమిటెడ్
ఫోన్ : 0866-2452129

విజయవాడ
స్టార్స్ ఆటోమొబైల్స్
ఫోన్ : 9848518117

రాయపూడి
2 బెడ్ రూం ఆపార్‌మెంట్ అద్దెకు కలదు. కార్ పార్కింగ్ ఉంది.
ఫోన్ :9440662699

గమనిక : క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవసిందిగా పాఠకులకు సూచించడమైనది. ఈ ప్రకటనల లావాదేవిలతో వార్తా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు.
- మేనేజర్

ప్రకటనలకు సంప్రదించండి
9440662699








































# 'మత ప్రచార మార్పిడి' అభూత కల్పనే

- 5 నెలల పాలనలోనే మంచి ముఖ్యమంత్రిగా పేరు
- మక్కా, జెరూసలెం యాత్రలకు ఆర్థికసాయం పెంపు
- వక్ఫ్ బోర్డు ఆస్తుల పరిరక్షణకు చర్యలు
- మదర్సాలకు ప్రత్యేక బోర్డు
- ప్రభుత్వంపై ప్రజల్లో 80 శాతం సంతృప్తి

:రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, మైనార్టీ సంక్షేమ శాఖ మాత్యులు అంజాద్ బాషా

**రాజధాని వార్తలు, అమరావతి :** మత ప్రచార మార్పిడికి ఆంగ్ల విద్యను ప్రవేశపెట్టారని ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, మైనార్టీ సంక్షేమ శాఖ మాత్యులు అంజాద్ బాషా ఖండించారు. గడిచిన 5 నెలల పాలనలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మంచి ముఖ్యమంత్రిగా పేరు తెచ్చుకున్నారని సంతోషం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విధానంపై 90 శాతం మంది ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్న అంశాన్ని మంత్రి అంజాద్ బాషా గుర్తుచేశారు.గత ఎన్నికలకు ముందు నవరత్నాల పేరుతో రెండు పేజీల మేనిఫెస్టో ద్వారా తయారుచేసిన హామీలను నెరవేర్చిన ఘనత ప్రభుత్వానికి దక్కిందన్నారు. తమ ప్రభుత్వానికి మేనిఫెస్టో భగవద్గీత, బైబిల్, ఖురాన్ వంటి పవిత్ర గ్రంథాలుగా భావిస్తున్నట్లు గతంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రకటించిన అంశాన్ని మంత్రి గుర్తుచేశారు.అనతికాలంలోనే వాలంటీర్లు, గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా లక్షలాది మంది యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశం కల్పించిన ఘనత తమ ప్రభుత్వానికి దక్కిందన్నారు. వైఎస్సార్ వాహనమిత్ర ద్వారా ఆటో కార్మికులకు రూ.10 వేల ఆర్థిక సహాయం, వేట నిషేధ సమయంలో మత్స్యకార కుటుంబాలకు గత ప్రభుత్వం కేటాయించిన రూ.4వేలను తమ ప్రభుత్వం 10 వేలకు పెంచామన్న విషయాన్ని గుర్తుచేశారు. అదే విధంగా ఎన్నికలకు ముందు చెప్పిన విధంగా రైతు భరోసాను ఒక ఏడాది ముందే అమలు చేయడంతో పాటు పెట్టుబడి సాయం కింద ఇచ్చే రూ.12,500 ను 13,500కు పెంచిన విషయాన్ని గుర్తుచేశారు. అలాగే అమ్మఒడి పథకం ద్వారా 45 లక్షల మంది తల్లుల ఖాతాలకు నేరుగా జనవరి నెలలో రూ.15 వేల రూపాయలను జమ చేయడం జరుగుతుందన్నారు.

హజ్, జెరూసలెం యాత్రలకు వెళ్లే వారి వార్షిక ఆదాయలను పరిగణలోకి తీసుకొని 3 లక్షల లోపు ఉన్న వారికి 40 వేల నుండి 60 వేల రూపాయలు, 3 లక్షల పైబడి ఆదాయం ఉన్న వారికి 20 వేల నుండి 30వేల రూపాయల ఆర్థికసాయం పెంచామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆక్రమణలకు గురైన వక్ఫ్ బోర్డు ఆస్తులను పరిరక్షించే చర్యలు చేపట్టామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వక్ఫ్ బోర్డుకు 60 వేల ఎకరాలుండగా అందులో 29 వేల ఎకరాలు వివాదాస్పదం, ఆక్రమణలో ఉన్నట్లు గుర్తించామన్నారు. వీటిపై ఇప్పటికే కొన్ని కోర్టు కేసులు నడుస్తున్నాయని సమస్యల పరిష్కారానికి ముగ్గురు సీనియర్ న్యాయవాదుల కమిటీని ఏర్పాటు చేయబోతున్నామన్నారు.తద్వారా త్వరితగతిన వక్ఫ్ బోర్డు ఆస్తులను స్వాధీనం చేసుకొని ముస్లీం, మైనార్టీల సంక్షేమానికి వినియోగిస్తామన్నారు. వక్ఫ్ బోర్డు ఆస్తుల పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం రూ.20 కోట్ల నిధులు ప్రభుత్వం కేటాయించింది. కడపలో ఆక్రమణకు గురైన వక్ఫ్ భూములను స్వాధీనం చేసుకొని కంచె వేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. విశాఖపట్టణంలోని దేవాడ ప్రాంతంలో సుమారు 27 గ్రామాల ప్రజలు 5 వేల ఎకరాల వక్ఫ్ బోర్డు భూములు వంశపారపర్యంగా ఆక్రమించుకొని నివాస ప్రాంతాలుగా, వ్యాపార కేంద్రాలుగా, వ్యవసాయ భూములగా సాగుచేసుకుంటున్నారు. ఈ సమస్యను సమస్య పరిష్కారానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తో చర్చించి నిర్ణయం తీసుకుంటానని ఉపముఖ్యమంత్రి వెల్లడించారు. ఉర్దూ అకాడమీలో అక్రమాలపై విజిలెన్స్ కమిటీ విచారణ చేపట్టిందని, అందులో అవినీతి జరిగిందని వెల్లడికాగా సంబంధిత సూపరింటెండెంట్‌ను విధులనుంచి తొలగించినట్లు తెలిపారు.

మదర్సా విద్యకు సంబంధించి ఎలాంటి ఉపాధి అవకాశాలు రాష్ట్రంలో లేనందున ఇతర రాష్ట్రాల్లో మదర్సాలు కొనసాగుతున్న తీరును పరిశీలించి రాష్ట్రంలో ప్రత్యేక మదర్సా బోర్డు ఏర్పాటుకు చర్యలు తీసుకోబోతున్నట్లు మంత్రి పేర్కొన్నారు. తద్వారా మదర్సా విద్యలో ఖురాన్, ఉర్దూ భాషతో పాటు ఆధునిక విద్యను అమలు చేసేలా చర్యలు తీసుకోబోతున్నట్లు తెలిపారు. జగనన్న అమ్మఒడి పథకం ద్వారా మదర్సాలో చదివే విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ.15 వేల రూపాయలు జమ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ప్రకటించారు.

కొన్ని రోజులుగా ఇసుక విషయంలో రాద్ధాంతం చేసిన ప్రతిపక్షాలకు రోజుకు రెండున్నర లక్షల టన్నుల ఇసుకను ప్రజలకు అందించడంతో విమర్శించడానికి ఏ విషయం దొరక్క ఆంగ్ల మాధ్యమంపై దుష్ప్రచారానికి తెరలేపాయని ఉపముఖ్యమంత్రి అంజాద్ బాషా అన్నారు. అదే విధంగా రాష్ట్రంలో అశాంతిని నెలకొల్పడానికి కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు.తమ ప్రభుత్వానికి అన్ని కులాలు, మతాలు, వర్గాలు సమానమేనన్నారు. పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందరికీ అందిస్తున్నామని మంత్రి వెల్లడించారు. ప్రతిపక్షాలు స్వార్థ ప్రయోజనం విమర్శలు చేయడం సమంజసం కాదన్నారు. హిందూ దేవాలయాల్లో అన్యమతస్థులు ఉద్యోగాలు చేస్తున్న విషయాన్ని మీడియా ప్రతినిధి ప్రస్తావించగా ప్రభుత్వం రాజ్యాంగబద్ధంగా శాసనాలను అనుసరించి నడుచుకొంటుందని వివరణిచ్చారు. ఇటీవల జరిగిన సీఎస్ బదిలీ అంశంలో పరిపాలన సౌలభ్యం కోసం జరుగుతున్న బదిలీలు తప్ప ప్రభుత్వంపై ఎలాంటి ఒత్తిడి లేదన్నారు. ఎవరెన్ని విమర్శలు చేసినా ప్రజల సంక్షేమం కోసం, ప్రజలకిచ్చిన హామీలు నెరవేర్చడం కోసం ప్రభుత్వం పనిచేస్తుందని ఉపముఖ్యమంత్రి అంజాద్ బాషా ప్రకటించారు.



## గుంటూరు జిల్లాలో సెల్ఫీలపై 'బ్యాన్'




**రాజధాని వార్తలు, అమరావతి :** ప్రస్తుత యువత సెల్ఫీల మోజులో కొట్టుకుపోతోంది. స్మార్ట్ ఫోన్ వినియోగించే వారిలో నూటికి 90 శాతం మంది సెల్ఫీలు తీసుకునే వారే. మిగిలిన వారితో పోలిస్తే యూత్ లో సెల్ఫీల మోజు మరింత ఎక్కువ. ఇటీవల ఒక బీటెక్ విద్యార్థిని సెల్ఫీ కోసం వెళ్లి కాల్వలో పడి మరణించిన వైనాన్ని సీరియస్ గా తీసుకున్న గుంటూరు జిల్లా పోలీసులు ఎక్కడపడితే అక్కడ సెల్ఫీలు తీసుకోవటంపై ఆంక్షలు విధించారు. ప్రమాదకర ప్రాంతాలు, జిల్లాలోని కాల్వ గట్లు, చెరువులు, జలాశయాల వద్ద సెల్ఫీలపై బ్యాన్ విధించారు. నిషేదాజ్ఞలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, జరిమానాలు విధిస్తామని స్పష్టం చేస్తున్నారు. దీనిలో భాగంగా రిజర్వాయర్లు, కాల్వల వద్ద ఫోటోలు దిగొద్దంటూ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తామంటున్నారు. జిల్లాలోని పులిచింతల జలాశయంలో మొసళ్లు ఉన్నాయని, ఏ మాత్రం ఏమరుపాటుగా ఉన్నా జలాశయంలో పడటానికి ఎక్కువ అవకాశం ఉందంటున్నారు. జిల్లావాసులు, ఆ జిల్లాకు వెళ్లేవారు సెల్ఫీల విషయంలో జాగ్రత్తగా ఉండాలి.

## ప్రెస్ అకాడమీ చైర్మన్‌గా శ్రీనాథ్ రెడ్డి



విజయవాడలో ప్రెస్ అకాడమీ చైర్మన్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన సీనియర్ జర్నలిస్ట్ దేవిరెడ్డి శ్రీనాథ్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపిన ఉపముఖ్యమంత్రి అంజద్ భాష.

**రాజధాని వార్తలు, విజయవాడ :** జర్నలిస్టుల సంక్షేమంపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ చైర్మన్ దేవిరెడ్డి శ్రీనాథ్‌రెడ్డి తెలిపారు. వారి సంక్షేమానికి ఏం చేయాలనేదానిపై సీఎంకు పూర్తి అవగాహన ఉందని చెప్పారు. ప్రెస్ అకాడమీ చైర్మన్‌గా శ్రీనాథ్‌రెడ్డి గురువారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు. శ్రీనాథ్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. విలేకరుల్లో నైపుణ్యాలను పెంపొందించేలా అకాడమీ తరఫున కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. సోషల్ మీడియాలో సమగ్రంగా సమాచారాన్ని తెలుసుకోకుండానే వార్తలొస్తున్నాయని, అది మంచిది కాదని అభిప్రాయపడ్డారు. వాస్తవ సమాచారాన్ని తెలుసుకున్నాకే విలేకరులు ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషా, రాష్ట్ర ప్రభుత్వ జాతీయ మీడియా సలహాదారు దేవులపల్లి అమర్, రాష్ట్ర సమాచార శాఖ కమిషనర్ విజయ్‌కుమార్, జర్నలిస్టు సంఘాల నేతలు పాల్గొన్నారు.

## రూ.50 లక్షలు నష్టపరిహారం ఇవ్వండి- బషిర్ అహ్మద్

**రాజధాని వార్తలు, గుంటూరు :** నారా హమారా టిడిపి హమారా సభలో ముస్లిం యువకుల మీద పెట్టిన కేసులను ఎత్తివేయాలని నాడు ముస్లిం లీగ్ పార్టీ తరఫునుండి మేము డిమాండ్ చేశాం. సాక్షి టీవీ లైవ్ డిబేట్ ఫోర్త్ ఎస్టేట్ లో ఈ మేరకు వాదనను కూడా వినిపించాను. మా డిమాండ్ ను పరిగణలోకి తీసుకుని కేసును ఎత్తివేస్తూ ఉత్తర్వులు ఇచ్చినందుకు గాను ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాము. రానున్న రోజుల్లో వైఎస్సార్సీపీ ప్రభుత్వం వస్తుందో రాదో అన్న సంశయం కూడా లేకుండా అన్ని ఇబ్బందులను బాధలను ఎదుర్కోవడానికి సిద్ధపడి ఇంత గొప్ప సాహసం చేసి నారా హమారా టిడిపి హమారా సభలో ప్లకార్డులను ప్రదర్శించి తెలుగుదేశానికి వ్యతిరేకంగా తెలుగుదేశం సభలో నినాదాలు చేసిన ముస్లిం యువకుల ధైర్యానికి ముస్లిం పార్టీగా మేము అభినందనలు తెలియజేస్తున్నాం. **వైయస్సార్ సిపి పార్టీ అధికారంలో రావడానికి వీరు చేసిన ఈ పని కీలకమైన మలుపు.** వీరు నిస్వార్థంగా చేసిన కృషి కారణంగానే ఈరోజు వైఎస్ఆర్సీపీ ఇంత ఘన విజయాన్ని సాధించి




ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది.

**కాబట్టి ముస్లింలీగ్ పార్టీగా మేము డిమాండ్ చేస్తున్నాం" ఈ యువకులకు ప్రతి ఒక్కరికి 50 లక్షల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని, అదేవిధంగా ఈ యువకులకు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని చెప్పి డిమాండ్ చేస్తున్నాం.** మీకు ఈ యువకుల మీద ముస్లింల మీద నిజమైన ప్రేమ అభిమానం ఆదరణ ఉంటే వెంటనే ఈ ఏడుగురు యువకులకు 50 లక్షల రూపాయల నగదు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని ముస్లిం పార్టీ డిమాండ్ చేస్తున్నాం కాని పక్షంలో మేము ఆందోళన చేస్తామని హెచ్చరిస్తున్నారు.

## చంద్రబాబు క్షమాపణ చెప్పాలి : రాజధాని రైతులు

**రాజధాని వార్తలు, అమరావతి :** రాజధాని అమరావతి నిర్మించటానికి 33 వేల వ్యవసాయ భూమిని ల్యాండ్ పూలింగ్ విధానంలో గత ప్రభుత్వం తీసుకుంది. అయితే 28వ తేదీన మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు రాజధాని ప్రాంతంలో పర్యటించనున్నారని తెలుసుకున్న స్థానిక రైతులు కొన్ని ప్రశ్నలను సంధిస్తున్నారు.

**ఉచిత విద్య అందిస్తామన్న టి.డి.పి ప్రభుత్వం** దానిజోలికి వెళ్లలేదు. రైతుల పిల్లలకు ఉచిత విద్య అందిస్తామని ఆశ చూపి భూములను తీసుకున్నారని స్థానిక రైతులు తెలుపుతున్నారు.

**ప్లాట్ల పంపిణీలో గోల్‌మాల్ చేసిన టి.డి.పి నాయకులు:** రైతులకిచ్చే ప్లాట్లను పారదర్శకంగా లాటరీ ద్వారా ఇస్తామని చెప్పి మంచి ప్లాట్లను తమ వర్గానికో, పార్టీ విధేయులకో కట్టబెట్టారంటున్న స్థానికులు.

**రోడ్లు** – రోడ్లు అసంపూర్ణంగా వేశారు. కమీషన్‌లకు కక్కుర్తి పడి మంత్రి నారాయణ, ఆయన అనుచరులు కాంట్రాక్టులను వివిధ కంపెనీలకు ఇచ్చి కమీషన్‌లు తీసుకుని రోడ్లను అసంపూర్ణంగా నిర్మించామన్నారు. వివిధ కాంట్రాక్టర్లను పనులు విభజించి చేయిస్తున్నామని చెప్పి ఎక్కువ మంది కాంట్రాక్టర్ల వద్ద కమీషన్‌లు వసూలు చేశారన్నారు. ఇందులో మాజీ ముఖ్యమంత్రి నుండి, లోకేష్ వరకు అనేకమంది టి.డి.పి నాయకులకు కమీషన్‌లు అందాయంటున్నారు.

**గ్రామకంతాలు–** రాజధాని గ్రామాలలో ఉన్న రైతులకున్న గ్రామ కంతాలను (స్థలాలు), మినహాయిస్తామని చెప్పి పూలింగ్‌లో భూమిని తీసుకున్నారు. తరువాత గ్రామకంతాలను కూడా తీసుకున్నారు. కాని టి.డి.పి రైతులకు చెందిన గ్రామ కంతాలను తీసుకోకపోవడం పై స్థానిక రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అభివృద్ధి పేరుతో రైతుల భూమిని తీసుకుని రైతులకిచ్చిన ప్లాట్లను అభివృద్ధి చేయకుండా కాలయాపన చేసిన టి.డి.పి ప్రభుత్వం దీంతో భూములిచ్చిన రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉందంటున్న స్థానిక రైతులు. ప్లాట్లకెళ్లే దారి లేదు. వ్యవసాయ భూమి లేదు. తాము మోసపోయామని వీటన్నింటికీ సమాధానం చెప్పి రాజధాని ప్రాంతంలో పర్యటించాలని కోరారు.



## 'ఓటుకు కోట్లు' కేసుపై సుప్రీంలో మరోసారి పిటిషన్





**రాజధాని వార్తలు, అమరావతి/న్యూఢిల్లీ :** తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన ఓటుకు కోట్లు కేసుపై వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణా రెడ్డి(ఆర్కే) సుప్రీం కోర్టులో పిటిషన్ వేశారు. ఎర్లీ హియరింగ్ కోసం ఆర్కే ఈ పిటిషన్ దాఖలు చేశారు. ఈ కేసుకు సంబంధించి 2017లో పిటిషన్ దాఖలు చేసినప్పటికీ.. సుప్రీం కోర్టులో లిస్టింగ్ కాకపోవడంతో ఆర్కే మరోసారి సుప్రీంను ఆశ్రయించారు. కాగా, 2015లో తెలంగాణలో జరిగిన శాసన మండలి ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థికి ఓటు వేయాల్సిందిగా ఆ పార్టీ నేతలు అప్పటి ఎమ్మెల్యే స్టీఫెన్‌సన్‌ను ప్రలోభపెట్టారు. ఈ క్రమంలో అప్పుడు టీడీపీలో కీలక నేతగా ఉన్న రేవంత్‌రెడ్డి రూ. 50 లక్షలతో రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. ఇందుకు సంబంధించిన వీడియోలో కూడా సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టాయి. ఈ కేసుకు సంబంధించి రేవంత్‌రెడ్డి కొన్ని రోజులపాటు జైలులో గడిపారు. అయితే ఈ కేసులో ప్రధాన సూత్రధారి టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడేనని ఆరోపణలు కూడా వచ్చాయి.

## 'అక్కడ నాలుగు బిల్డింగ్‌లు తప్ప ఏమీ లేవు'

**రాజధాని వార్తలు, అమరావతి :** గత ఐదేళ్ల పాలనలో చంద్రబాబు నాయుడు రాజధాని పేరుతో నాలుగు బిల్డింగ్‌లు తప్ప ఇంకేమీ కట్టలేదని మంత్రి బొత్స సత్యనారాయణ విమర్శించారు. రాజధాని పేరుతో రైతులను ముంచారని, అందుకే ఆయన్ను ఇంట్లో కూర్చొపెట్టారని ఎద్దేవా చేశారు. చంద్రబాబు నాయుడు రాజధానిలో తిరుగుతానని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఏం చేశారని రాజధానిలో తిరగడానికి వెళ్తున్నారని ప్రశ్నించారు. రాజధానిలో నాలుగు బిల్డింగ్‌లని 57శాతం నుంచి 90శాతం వరకు కట్టారని, అంతకంటే ఎక్కువ కట్టింది ఒక్కటి కూడా రాజధానిలో లేదన్నారు. రాజధాని పేరుతో రైతులను నిలువునా ముంచారని మండిపడ్డారు. చంద్రబాబు హయంలో మోసపోయిన రైతులను కచ్చితంగా ఆదుకుంటామని చెప్పారు. ఎంత మందికి ప్లాట్లు ఇవ్వాలో, ఎలా ఇవ్వాలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమీక్ష చేశారని తెలిపారు. మాతృ భాషకు తమ ప్రభుత్వం వ్యతిరేకం కాదని బొత్స అన్నారు. పేద విద్యార్థుల కోసమే ఆంగ్ల మాధ్యమాన్ని తీసుకువచ్చామని చెప్పారు.



# మంగళగిరి ప్రెస్ కబ్ల్‌కు శంఖుస్థాపన

## ఎమ్మెల్యే ఆర్‌కె చొరవతో సంక్రాంతి నాటికి భవనం సిద్ధం







**రాజధాని వార్తలు, మంగళగిరి :** వామపక్ష భావజాలం మెండు.. ఆధ్యాత్మికంగాను ప్రసిద్ధి. చేనేత కేంద్రంగా పేరు. ఇక ఉమ్మడి రాష్ట్ర విభజన తర్వాత రాజధాని కేంద్రంగా ప్రత్యేక గుర్తింపు. రాష్ట్ర రాజకీయాలకు కేంద్రబిందువు. ఇంతటి చైతన్యవంతమైన మంగళగిరి ప్రాంతంలో మీడియాది చాలా చురుకైన పాత్ర. తొలినాళ్ళలో జర్నలిజం వృత్తిగా స్వీకరించినవాళ్ళలో సామాజిక హితమే ధ్యేయంగా అత్యంత ప్రాధాన్యం ఉండేది. కాలానుక్రమంగా జర్నలిజంలో వేగం పెరిగి... విస్తృతి పెరిగి ప్రింట్ మీడియాతో పాటు ఎలక్ట్రానిక్ మీడియాలో ఉరుకులు, పరుగులుగా జర్నలిస్టుల జీవనగమనం మారింది. ఆర్థికంగా వెసులుబాటు లేకున్నా సామాజిక గుర్తింపు వృత్తిపరంగా ముందుకు నడిపించింది.

సాంకేతిక పరిజ్ఞానం విస్తృతి పెరగడంతో జర్నలిజం వేగం పెరిగింది. అంతకుముందు పరిస్థితులు భిన్నంగా ఉండేవి. వార్తా సేకరణ ఒక ఎత్తు అయితే, పత్రికల ప్రచురణ కేంద్రాలకు పంపడం మరో ఎత్తుగా ఉండేది. ఇంతటి క్లిష్ట పరిస్థితుల్లోనూ వృత్తిపరంగా పోటీ.. తెల్లారి పత్రికల్లో తమ వార్తాకథనాలను చూసి ఎవరు బాగా కవరు చేశారనే చర్చ కొనసాగేది. జర్నలిస్టుల మధ్య పోటీ తత్వం అలా ఉండేది తొలినాళ్ళలో.

మంగళగిరి జర్నలిస్టులకు జిల్లాలోనే ఓ ప్రత్యేక గుర్తింపు ఉండేది. అయినా మంగళగిరిలో ప్రెస్ క్లబ్ కు నాంది పడలేదు. చాన్నాళ్లు బస్టాండ్ ఎదురుగా ఉన్న భాగ్యలక్ష్మి సైకిల్ షాపులో బల్లలు, స్టూళ్లు ఆసరాగా చేసుకుని హడావిడిగా వార్త కథనాలను రాసేపరిస్థితి. ఆ తర్వాతికాలంలో మండల పరిషత్ కాంప్లెక్సులో ప్రెస్ క్లబ్ కు ఒక రూము సమకూరడం.. తదనంతర కాలంలో మీడియా విస్తృతి పెరగడంతో ప్రాంతీయ కేంద్రాలు రావడం... మీడియా రంగంలో జర్నలిస్టులు పెరగడం వంటివి కాలానుగుణంగా జరిగాయి.

మంగళగిరి ప్రాంతంలో ఎందరో రాజకీయ ప్రముఖులు వివిధ కీలక పదవులు నిర్వర్తించినా... కారణాలు ఏమైతేనేమి ప్రెస్ క్లబ్ కార్యరూపం దాల్చలేదు. దశాబ్దాల కల నేటికి నెరవేరింది. ప్రెస్ క్లబ్ నిర్మాణానికి నాంది పడిందీరోజు. గౌరవ శాసనసభ్యులు ఆళ్ల రామకృష్ణా రెడ్డి స్వహస్తాలతో శంకుస్థాపన కార్యక్రమం ఆహ్లాదకర వాతావరణంలో జరగడం ముదావహం. ప్రెస్ క్లబ్ నిర్మాణానికి దాత ఒకరు ముందుకురావడం, కొత్త సంవత్సరం ప్రారంభంలో గృహప్రవేశం జరుగుతుందని ఎమ్మెల్యే ఆర్కే సభాముఖంగా ప్రకటించడం ఆనందదాయకం. ప్రెస్ క్లబ్ నిర్మాణం ఆవశ్యకతను గుర్తించిన ఎమ్మెల్యే ఆర్కే ప్రత్యేక చొరవచూపి కార్యరూపం దాల్చేలా కృషిచేయడం, ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి సహృదయంతో దాత ముందుకు రావడంపై జర్నలిస్టుల్లో హర్షాతిరేకం వ్యక్తమవుతోంది.

శంకుస్థాపన కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు కొలికపూడి రూఫస్, వానపల్లి బ్రహ్మానాయుడు, ఎస్. కృష్ణ ప్రసాద్, అవ్వారు శ్రీనివాసరావు, గోరంట్ల పూర్ణచంద్రరావు, లక్ష్మణ్, మంచికలపూడి సిరిబాబు, వెంకటేశ్వర రెడ్డి, మురళీ, అన్వేష్, ఇంకా తాడేపల్లి, దుగ్గిరాల మండలాల జర్నలిస్టులు, నూతక్కి కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, రాజధాని వార్తలు పత్రిక ఎడిటర్, పబ్లిషర్ హుస్సేన్ ఖాన్ పాల్గొన్నారు. - కె.ఆర్

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/s Vastitude Media Pvt. Ltd., and Printed at M/s Jagati Publications Ltd., Sakshi Press, Survey No. 766/2, Ankireddy Palem Village, Guntur Rural, 522005, Guntur Distt. A.P. and Published at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur Distt, Andhra Pradesh-522237. Editor: Pattan Hussain Khan, RNI NO: APTEL/2015/66622, Postal Regd No: GTR/84/2019-21, Cell 94406 62699, Email : rajadhanivartalu1@gmail.com